అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
బుధవారం 25, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :273 | పేజీలు :04

శ్రీతేజ్‌కు రూ. 2 కోట్లు

- బాధిత కుటుంబానికి పుష్ప టీం భారీ సాయం
- కిమ్స్‌లో దిల్ రాజు, అల్లు అరవింద్ పరామర్శ

03

కుప్పకూలిన విమానం

- 80 మందికిపైగా మృతి..
- ఖజకిస్థాన్‌లో ఘోర ప్రమాదం
- దట్టమైన పొగమంచే కారణం !

03

చర్చిలో ప్రార్థనలు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కొండా, దామోదర, పొంగులేటి

ఉపాధి హామీ పథకానికి స్ఫూర్తి

మెదక్ చర్చి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు
- సీఎంతోపాటు మంత్రుల ప్రత్యేక ప్రార్థనలు
- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

02

మరిన్ని కథనాలు రేపటి సంచికలో

పడుకోని పైసలు తెచ్చియ్యి

ఎవతికి పుట్టినవే లం.. !

ఎవతికి పుట్టినవే దొంగ లం.. ! డబ్బులు లేకపోతే ఎవడి దగ్గరైనా పండి పైసలు తెచ్చియ్యి లం.. ! నా అయ్యకు వాడు పుట్టిండా ? వాడి అయ్యకు నేను పుట్టిన్నా. వాడి గురించి నువ్వు ఎవతివే నాకు ఫోన్ చేయడానికి లం.. ! వాడో పెద్ద ఛీటర్.. దొంగ లం... కొడుకు. ఆ ఇల్లును నేను ఆక్యుపై చేసుకున్న. ఇంట్ల నేను ఉంటానా. మూడు ఇళ్లకు తాళం వేసిన..! ఇదీ నగరానికి చెందిన ఓ ప్రముఖ చిట్ ఫండ్ కంపెనీ యజమాని బూతు పురాణం. తన భర్తకు ఆరోగ్యం బాగోలేదని, తామిప్పుడు హాస్పిటల్‌లో ఉన్నామని, కాస్త రెండు నెలలు సమయం ఇవ్వమని ఓ మహిళ ఫోన్ కాల్‌లో ఏడుస్తూ రిక్వెస్ట్ చేసిన పాపానికి విచక్షణ మరిచి, మహిళ అన్న కనీస ఇంగితం లేకుండా నోటి కొచ్చినట్లు, పత్రికలో రాయలేని విధంగా తిట్ల దండకం అందుకున్నారు ఆ ప్రముఖుడు. మహిళ ఏడుస్తున్నా, దవాఖానలో ఉన్నామని, నమ్మ కం లేకపోతే వీడియో కాల్ చేసి తన భర్తను చూపుతామన్నా వినకుండా దురుసుగా, అత్యంత జుగుప్సాకరంగా ప్రవర్తించాడు. ఓ దేవత పేరుతో చిట్ ఫండ్ కంపెనీ నెలకొల్పటమే గాకుండా తన నేమ్ లోనే ఓ పుణ్యక్షేత్రం కలిగి ఉన్న ఈ పెద్దమనిషి ఒక మహిళ పట్ల ఫోన్ లో చాలా అసభ్యక రంగా మాట్లాడటం చర్చనీయమైంది. డిపాజిట్‌దారులకు కోట్ల రూపాయలు బకాయిలు పెడుతూ, ఖాతాదారులను కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిప్పుకుంటూ, ముప్పుతిప్పలు పెడుతున్న సదరు చిట్‌ఫండ్ యజమాని తనకు రావాల్సిన పైసల విషయంలో మాత్రం బెదిరింపులకు పాల్పడటమేగాక, ఎలా వేధింపులకు గురిచేస్తున్నాడో తెలిపేందుకు ఈ ఫోన్ కాల్ రికార్డింగ్ ఓ మచ్చుతునక మాత్రమే.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- బంగారం అమ్మి డబ్బులు కట్టు
- ప్రముఖ చిట్‌ఫండ్ సంస్థ యాజమాని బూతుపురాణం
- ఫోన్ కాల్‌లో మహిళపై అసభ్యకరంగా ప్రవర్తన
- పత్రికలో రాయలేని విధంగా తిట్ల దండకం
- గతంలోనూ అతడిపై అనేక కేసులు
- సంస్థలోని ఉద్యోగులపైనా వేధింపులు నిత్యకృత్యం
- సార్ టార్చర్ భరించలేకే సంస్థ మాజీ ఉద్యోగి సూసైడ్ !
- డబ్బు, ప్లాట్ల ఆశచూపి కుటుంబంతో సెటిల్‌మెంట్
- మళ్లీ మితిమీరుతున్న ఆగడాలు..
- కోట్ల రూపాయల డిపాజిట్లు పక్కదారి!
- లబోదిబోమంటున్న డిపాజిట్‌దారులు
- రేపటి సంచికలో మరిన్ని వివరాలు...

మెదక్‌కు ఉప రాష్ట్రపతి

- ఘన స్వాగతం పలికిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ
- రాష్ట్రంలో రెండు రోజులపాటు ధన్‌ఖడ్ పర్యటన
- విస్తృత ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

04

క్రీస్తు బోధనలు

మార్గదర్శకం

వసుదైక కుటుంబ భావన విశ్వమంతా పరిణవిల్లాలి

- శాంతి, సహనం, కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలి
- క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి సీతక్క
- ఉమ్మ డి జిల్లాలో ఘనంగా వేడుకలు

04

బుధవారం
25.12.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

పడుకొని పైసలు తెచ్చియ్యి

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి:

ఎవతికి పుట్టినవే దొంగ లం.. ! డబ్బులు లేకపోతే ఎవడి దగ్గరైనా పడుకుని పైసలు తెచ్చియ్యి లం.. ! నా అయ్యకు వాడు పుట్టిండా ? వాడి అయ్యకు నేను పుట్టిన్నా. వాడి గురించి నువ్వు ఎవతివే నాకు ఫోన్ చేయడానికి లం.. ! వాడో పెద్ద ఛీటర్.. దొంగ లం... కొడుకు. ఆ ఇల్లును నేను ఆక్కుపై చేసుకున్న. ఇంట్ల నేను ఉంటానా. మూడు ఇళ్లకు తాళం వేసిన..!

- ఎవతికి పుట్టినవే లం.. !
- బంగారం అమ్మి డబ్బులు కట్టు
- ప్రముఖ చిట్‌ఫండ్ సంస్థ యాజమాని బూతుపురాణం
- ఫోన్ కాల్‌లో మహిళపై అసభ్యకరంగా ప్రవర్తన
- పత్రికలో రాయలేని విధంగా తిట్ల దండకం
- గతంలోనూ ఆతడిపై అనేక కేసులు
- సంస్థలోని ఉద్యోగులపైనా వేధింపులు నిత్యకృత్యం
- సార్ టార్చర్ భరించలేకే సంస్థ మాజీ ఉద్యోగి సూసైడ్ !
- డబ్బు, ప్లాట్ల ఆశచూపి కుటుంబంతో సెటిల్‌మెంట్
- మళ్లీ మితిమీరుతున్న ఆగడాలు..
- కోట్ల రూపాయల డిపాజిట్లు పక్కదారి!
- లబోదిబోమంటున్న డిపాజిట్‌దారులు
- రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

ఇదీ నగరానికి చెందిన ఓ ప్రముఖ చిట్ ఫండ్ కంపెనీ యజమాని బూతు పురాణం. తన భర్తకు ఆరోగ్యం బాగోలేదని, తామిప్పుడు హాస్పిటల్‌లో ఉన్నామని, కాస్త రెండు నెలలు సమయం ఇవ్వమని ఓ మహిళ ఫోన్ కాల్‌లో ఏడుస్తూ రిక్వెస్ట్ చేసిన పాపానికి విచక్షణ మరిచి, మహిళ అన్న కనీస ఇంగితం లేకుండా నోటి కొచ్చినట్లు, పత్రికలో రాయలేని విధంగా తిట్ల దండకం అందుకున్నారు ఆ ప్రముఖుడు. మహిళ ఏడుస్తున్నా, దవాఖానలో ఉన్నామని, నమ్మకం లేకపోతే వీడియో కాల్ చేసి తన భర్తను చూపుతామన్నా వినకుండా దురుసుగా, అత్యంత జుగుప్సాకరంగా ప్రవర్తించాడు. ఓ దేవత పేరుతో చిట్ ఫండ్ కంపెనీ నెలకొల్పటమే గాకుండా తన నేమ్ లోనే ఓ పుణ్యక్షేత్రం కలిగి ఉన్న ఈ పెద్దమనిషి ఒక మహిళ పట్ల ఫోన్ లో చాలా అసభ్యక రంగా మాట్లాడటం చర్చనీయమైంది. డిపాజిట్‌దారులకు కోట్ల రూపాయలు బకాయిలు పెడుతూ, ఖాతాదారులను కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిప్పుకుంటూ, ముప్పుతిప్పలు పెడుతున్న సదరు చిట్‌ఫండ్ యజమాని తనకు రావాల్సిన పైసల విషయంలో మాత్రం బెదిరింపులకు పాల్పడటమేగాక, ఎలా వేధింపులకు గురిచేస్తున్నాడో తెలిపేందుకు ఈ ఫోన్ కాల్ రికార్డింగ్ ఓ మచ్చుతునక మాత్రమే.

ఉద్యోగి సూసైడ్ పైనా అనుమానాలు

హన్మకొండలోని తన చిట్ ఫండ్ కంపెనీలో పనిచేసే మాజీ కీలక ఉద్యోగి ఆత్మహత్యకు సదరు యజమాని వేధింపులు, వైఖరే కారణమని ఆరోపణలు వచ్చాయి. నగరంలోని ఓ హోటల్ రూంలో ఉరేసుకొని ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడటం అప్పట్లో సంచలనం సృష్టించింది. చాలామందితో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయించడం వాటి మెచ్యూరిటీ గడువు పూర్తయినా డబ్బులు చెల్లించకపోవడంతో డిపాజిటర్లు డబ్బుల కోసం సదరు ఉద్యోగిపై ఒత్తిడి తీసుకురావడంతో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాడు. అయినా సంబంధిత యాజమాన్యం పట్టించుకోకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడితో సూసైడ్ చేసుకున్నట్లు సూసైడ్ లెటర్ లో వెల్లడించడం గమనార్హం. వాట్సాప్ గ్రూపులో సూసైడ్ లెటర్ చెక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే. కంపెనీలో కొన్ని కోట్ల డిపాజిట్లు, చిట్స్ వేయించానని, డబ్బులు చెల్లించలేక తమ సంస్థ వెంచర్లలో ల్యాండ్ ఇచ్చినట్లు పేర్కొన్నాడు. ఆ ల్యాండ్ తమకు అవసరం లేదని, తమకు డబ్బులే కావాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ లెటర్లో పేర్కొనడం విధితమే.

చెల్లింపుల్లో అదే నిర్లక్ష్యం..

రాష్ట్రంలో దాదాపు అరవై బ్రాంచీలతోపాటు గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలో 8 బ్రాంచ్‌లను స్థాపించి ఈ లోకల్ బ్రాంచిల్లో నెల నెల సుమారు రూ.30కోట్ల చిట్స్ బిజినెస్ సాగించిన సదరు చిట్‌ఫండ్ యాజమానికి కేసులు, అరెస్టులు కొత్తేంకాదు. ఓ కేసులో ఇటీవల పొరుగు జిల్లాలో జైలుకు వెళ్లి బయటకు వచ్చిన ఈయన ఆగడాలు మళ్లీ శృతి మించుతున్నట్లు తెలుస్తోంది. ఖాతాదారులు, డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకుండా మొండిగా వ్యహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చిట్టీ గడువు ముగిసి నెలలు, ఏళ్లు గడుస్తున్నా డబ్బులు తిరిగి ఇవ్వడంలేదు. ప్రధానంగా పలువురు డిపాజిట్‌దారులు ఈయన సంస్థలో కోట్ల రూపాయలు డిపాజిట్ చేశారు. వీరిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ సైతం ఉన్నారు. ఖాతాదారుల, డిపాజిటర్ల సొమ్మును అక్రమంగా దారి మళ్లించి లాభాల కోసం ఇతర వ్యాపారాల్లో భారీగా పెట్టుబడి పెట్టారు. జనం సొమ్ముతో దర్జాగా అందలం ఎక్కేందుకు స్కెచ్ వేశారు. తీరా గడువు ముగిశాక డిపాజిట్ దారులకు డబ్బు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెడుతున్నట్లు పలువురు బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలోనే గతంలో బాధితులు న్యాయం కోసం పోలీసు కమిషనరేట్ బాటపట్టిన సంగతి తెలిసిందే. సీపీ అంబర్ కిశోర్ ఝా గత జనవరి 4న సదరు చిట్‌ఫండ్ సంస్థ యజమానిని పిలిచి మందలించి, మూడు విడుతల్లో చెల్లించాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. అయినప్పటికీ ఏడాది గడుస్తున్నా సీపీ ఆదేశాలు కూడా భేఖాతర్ చేస్తూ ఖాతాదారులకు డబ్బు చెల్లించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటుండం సదరు చిట్‌ఫండ్ యజమాని వైఖరికి అద్దంపడుతోంది. రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

'ఉపాధి' పథకానికి స్ఫూర్తి మెదక్ చర్చి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు
- సీఎంతోపాటు మంత్రుల ప్రత్యేక ప్రార్థనలు
- క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

అక్షరదర్బార్, మెదక్: దేశంలో అమలవుతున్న జాతీయ ఉపాధి హామీ పథకానికి మెదక్ చర్చి నిర్మాణమే స్ఫూర్తి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందేళ్ళ క్రితం కరువు కాటకాలతో ప్రజలు ఆకలి దప్పులతో అలుమటిస్తున్న సమయంలో పనికి ఆహార పథకం కింద మెదక్‌లో చర్చి నిర్మాణం చేపట్టారని అన్నారు. ఎంతోమంది పేదలకు పదేళ్లపాటు పని కల్పించి భోజనం పెట్టే ఆలోచనతో నిర్మాణం చేపట్టడం గొప్ప విషయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో కూలీలకు పని కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని మెదక్ చర్చి నిర్మాణమే స్ఫూర్తి అని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళిత క్రిస్టియన్లు, గిరిజనులకు ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. మెదక్ చర్చిని మరింత అద్భుతంగా తీర్చిదిద్దేందుకు దాదాపు రూ. 30 కోట్లు మంజూరు చేశామని గుర్తుచేశారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నామని సీఎం అన్నారు. ఆయన వెంట జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖతోపాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

కవ్వాల్ టైగర్ ఫారెస్టుపై పరిశోధన పత్రం

వరంగల్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన పొడిశెట్టి వరుణ్ కవ్వాల్ టైగర్ రిజర్వు అడవులపై పరిశోధన పత్రాన్ని సమర్పించాడు. సిద్దిపేట జిల్లా ములుగు అటవీ కళాశాల, పరిశోధన సంస్థలో ఎమ్మెస్సీ 2022-24 బ్యాచ్‌కు చెందిన వరుణ్ తన ఎమ్మెస్సీ పరిశోధనలో భాగంగా ''గిట్టల క్షీరజాల మేత, ఉడుంపూర్ రేంజ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ అడవులపై ప్రభావం'' అన్న అంశంపై పరిశోధించి దాని ఫలితాలను ప్రచురించాడు. ఈ పరిశోధన చైర్మన్ డాక్టర్ మిల్కూరి చిరంజీవ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం గర్వంగా ఉందని వరుణ్ పేర్కొన్నాడు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చీల్లో క్రైస్తవుల ప్రార్థనలు
- హాజరైన ప్రజాప్రతినిధులు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయశంకర్ భూపాలపల్లి కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో ప్రార్థనలు చేశారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వేర్వేరుగా వేడుకల్లో పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర

కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లచక్రపాణి, నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

- హాస్టల్ గదిలోనే ఉరేసుకుని మృతి
- ఏకశిలా జూనియర్ కళాశాలలో ఘటన
- విషయం బయటకు పొక్కకుండా మేనేజ్ మెంట్ జాగ్రత్తలు
- యాజమాన్యం వేధింపులే కారణమంటున్న విద్యార్థులు
- కాలేజీ ఎదుట అర్ధరాత్రి విద్యార్థి సంఘాల ఆందోళన
- చైర్మన్ తిరుపతిరెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్



అక్షరదర్బార్, హనుమకొండ: నగరంలోని ఏకశిలా జూనియర్ కళాశాల బాలికల క్యాంపస్‌లో దారుణం ఘటన చోటుచేసుకుంది. ఇంటర్ ఫస్టియర్ విద్యార్థిని శ్రీదేవి హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం కలకలంరేపింది. అయితే బాలిక తల్లి దండ్రులు, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా పోస్టుమార్టం నిర్వ హించేందుకు కళాశాల సిబ్బంది బాలిక మృతదేహన్ని ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఘటన గురించి తెలుసు కున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట మంగళ వారం అర్ధరాత్రి పెద్దఎత్తున ఆందోళనకు దిగాయి. విద్యార్థిని మృతికి యాజమాన్యమే కారణంటూ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. మేనేజ్మెంట్ ఒత్తిడి వల్లే శ్రీదేవి మృతిచెందిందంటూ నినాదాలు చేశారు. అనుమతి లేకుండా కళాశాల నిర్వహిస్తున్నారని, కాలేజీ ఛైర్మన్ తిరుపతి రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

న్యాయంచేయండి

కాగా, మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఘటన జరిగితే విషయం బయటకు పొక్కకుండా కళాశాల యాజమాన్యం మేనేజ్ చేసిందంటూ విద్యార్థి నేతలు ఆరోపిస్తున్నారు. ఘటనపై ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. బాలిక ఎందుకు ఆత్మహత్య చేసుకుంది, యువతి తల్లిదండ్రులు, పోలీసులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహన్ని ఆస్పత్రికి తరలించాల్సిన అవసరం ఏంటి ?, ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలా లేక మరేదైనా కారణమా ? అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను మృతురాలి తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మృతురాలిది మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రాంధన్ తండా. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దిల్ రాజుకు చెక్కును అందజేస్తున్న పుష్ప టీం

శ్రీతేజ్‌కు రూ.2 కోట్లు

- బాధిత కుటుంబానికి పుష్ప టీం భారీ సాయం
- కిమ్స్ లో దిల్ రాజు, అల్లు అరవింద్ పరామర్శ

అక్షరదర్బార్, హైదరాబాద్: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్ కుటుంబానికి అల్లు అరవింద్ రూ. 2 కోట్ల సాయం అందించనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్‌ను ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజుకు అందజేశారు. ఈమొత్తం సాయంలో అల్లు అర్జున్ రూ. కోటి, పుష్ప డైరెక్టర్ సుకుమార్ రూ. 50 లక్షలు, మైత్రీ మూవీస్ తరఫున రూ. 50 లక్షలు అందజేశారు. ఈమేరకు దిల్ రాజు, అల్లు అరవింద్, మరికొందరు సినీ ప్రముఖులు కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను, అతని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ప్రకటించారు. కిమ్స్‌లో మీడియాతో మాట్లాడిన అల్లు అరవింద్.. శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇదిలాఉంటే.. ఇప్పటికే అల్లు అరవింద్ రూ. 10 కోట్ల డీడీ పంపినట్లు శ్రీతేజ్ తండ్రి ప్రకటించారు. అలాగే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ. 25 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ. 50 లక్షలు అందజేసినట్లు ఆయన తెలిపారు. సినీ ప్రముఖులంతా సీఎంను కలుస్తామని దిల్ రాజు తెలిపారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం, సినీ పరిశ్రమ మధ్య తనను వారధిగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినట్లు దిల్ రాజు చెప్పారు.

నూతన దంపతులకు సోదా ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ పండ్ల వ్యాపారి చెమ్మాల సరస్వతి-రవీందర్ కూతురు సంధ్యారాణి-రాజా వివాహ వేడుక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరగగా పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన తోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , కౌన్సిలర్ ఏకు రాజు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మచ్చ సుమన్, ఏకు బొబ్బిలి, సుదమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి

అక్షర దర్బార్, పరకాల : మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారి వాజ్ పేయి జయంతి వేడుకలను పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు హాజరై మాట్లాడుతూ దేశానికి ఆదర్శ పురుషుడు మాజీ ప్రధాని వాజ్ పేయి అని, శత్రుదేశంతో సైతం శాంతి కోరుతూ బస్సు యాత్ర చేసి ప్రపంచ శాంతికి మారుపేరుగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్,జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, నడికూడ మండల అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, పరకాల పిఏసిఎస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, కొలను పాక భద్రయ్య, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

ప్లాటు కొనిస్తానని మోసం

నిందితుడి అరెస్టు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి వెంకటేశ్వర కాలనీలో ఫ్లాట్ కొనిస్తానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని బుధవారం అరెస్టు చేసినట్లు భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు. చెల్పూర్ గ్రామానికి చెందిన అల్లూరి కుమార్ భూపాలపల్లిలో ప్లాట్ కొనిస్తానని వరంగల్ కొత్తవాడకు చెందిన అయిత లీలను నమ్మించి రూ.25 లక్షలు తీసుకొని మోసం చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అల్లూరి కుమార్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సీఐ తెలిపారు.

శాయంపేట ఎస్సైకి పలువురి శుభాకాంక్షలు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట ఎస్సై జక్కుల పరమేశ్వర్ ను బుధవారం కాంగ్రెస్ శాయంపేట మండలం యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిల సుకుమార్, నాయకులు రేణికుంట్ల శివ సుమన్, మోరే సుమన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ఎస్సై జక్కుల పరమేశ్వర్ ను పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, శాయంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, మైలారం మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, దైనంపల్లి కరుణబాబు, గ్రామ అధ్యక్షుడు గాజే రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై పరమేశ్వర్

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకి ఎస్సై పరమేశ్వర్ బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించవద్దని, అల్లర్లకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. రౌడీషీటర్లు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

కుప్పకూలిన విమానం

- 80 మందికిపైగా మృతి..
- కజకిస్థాన్ లో ఘోర ప్రమాదం
- దట్టమైన పొగమంచే కారణం !

అక్షరదర్బార్, న్యూఢిల్లీ: కజకిస్థాన్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఒక ప్యాసింజర్ ఫ్లైట్ అక్టౌ దగ్గర్లో కుప్పకూలింది. ఈ ఘటనలో 80 మందికిపైగా ప్రాణాలు విడిచారని సమాచారం. అజర్‌బైజాన్‌లోని బాకు నుంచి బయలుదేరిన ప్యాసింజర్ ఫ్లైట్ రష్యా రిపబ్లిక్ చెచెన్యా రాజ ధాని గ్రోజ్నీ వైపు వెళ్లింది. ఆ సమయంలో దట్టమైన పొగమం చు ఏర్పడటంతో గ్రోజ్నీ నుంచి దానిని దారి మళ్లించారు. ఈ క్రమంలోనే అక్టౌ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నించారు. కానీ ప్రమాదవశాత్తూ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో విమానం కూలిపోయింది. ఈ ఘటనకు ముందు ఎయిర్‌పోర్ట్ మీద ఫ్లైట్ పలుమార్లు గిరగిరా తిరిగి, కింద పడిపోయిందని సమాచారం. ఒక్కసారిగా విమానం నేలకూలడంతో భారీగా మంటలు చెలరేగాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

బుధవారం
25.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఫెస్టిసైడ్ షాపును ప్రారంభిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

భూపాలపల్లి టు కిషన్ రావు పల్లి

- త్వరలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం
- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

అక్షర దర్బార్ మల్హర్ : త్వరలోనే కిషన్ రావు పల్లి నుంచి భూపాలపల్లి జిల్లా కేంద్రం వరకు అటవీ మార్గంలో తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మండలంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొని మల్లారంలోని శ్రీవెంకటేశ్వర ఇండస్ట్రీట్, పెద్దతూండ్ల ఎరువుల,పురుగు మందుల దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. కిషన్ రావుపల్లి అడవి ప్రాంతం మీదుగా ఫారెస్ట్ లో అటవీశాఖ అనుమతులు వచ్చాయని, కొత్త సంవత్సరంలో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణంతో జిల్లా కేంద్రానికి దూరభారం తగ్గడమే కాకుండా పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ రాష్ట్ర చైర్మన్ ప్రకాష్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి మలహాల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, కిషన్ నాయక్, రూపేస్ రావు,రాహుల్,కొండ రాజమ్మ, మమత, చిగురు సది, ఇందారపు చెంద్రయ్య, ప్రభాకర్, సురేష్ రావు, శ్రీదర్, సతీష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..

అధైర్య పడొద్దు.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పెద్దతూండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి యాదవ్ తల్లి జక్కుల బతుకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం బాధిత కుటుంబాన్ని మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపిపి మల్హర్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, రాజు నాయక్, మండల రాహుల్, కిషన్ నాయక్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన నాగుర్ల..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణానికి చెందిన పంచగిరి వసంత వెంకటేశ్వర్లు కుమారుడు ప్రణీత్–రమ్య వివాహము పట్టణంలోని జిఎస్ఆర్ గార్డెన్ లో జరగగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ జిల్లా నాయకులు జెండా రాజేష్, సురేందర్, మల్లయ్య, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న నాగూర్ల వెంకటేశ్వర్లు

కేక్ కట్ చేస్తున్న మంత్రి సీతక్క

క్రీస్తు బోధనలు మార్గదర్శకం

- వసుదైక కుటుంబ భావన విశ్వమంతా పరిఢవిల్లాలి
- శాంతి, సహనం, కరుణ ప్రతిఒక్కరూ కలిగి ఉండాలి
- క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర మంత్రి సీతక్క
- ఉమ్మడి జిల్లాలో ఘనంగా వేడుకలు

అక్షరదర్బార్, ములుగు: క్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి బాటలు వేయాలని, వసుదైక కుటుంబ భావన విశ్వమంతా పరిఢవిల్లాలని మంత్రి సీతక్క అన్నారు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని పీఎస్ఆర్ గార్డెన్ పాస్టర్ రోని ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ .. క్రీస్తు బోధనలు విశ్వ మానవాళికి మార్గదర్శకమని, శాంతి, సహనం, కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం అని సూచించారు. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుందన్నారు. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల మీద ఏసు క్రీస్తు దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని మంత్రి సీతక్క ప్రార్థించారు. కాగా, ఉమ్మడి జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు కేక్ కట్‌చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

అక్షర దర్బార్,శాయంపేట : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ మోగిలి, ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి అన్నారు. బుధవారం మండలంలోని మైలారంలో బూత్ కమిటీని ఎన్నుకున్నారు. 304 బూత్ అధ్యక్షుడిగా శ్రీరాముల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా సూనె శ్రీకాంత్, పల్లెబోయిన తిరుపతి, కుక్కల వేణు, సూనె వెంకటేష్, కొటం శివ, మస్కే దిలీప్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూతం తిరుపతి, మోతే విక్రమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ కు ఉప రాష్ట్రపతి

- ఘన స్వాగతం పలికిన జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ
- రాష్ట్రంలో రెండు రోజులపాటు ధన్‌ఖడ్ పర్యటన
- విస్తృత ఏర్పాట్లు చేసిన యంత్రాంగం

అక్షరదర్బార్, మెదక్: భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ మెదక్ జిల్లాకు చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో కౌడిపల్లి మండలం తునికి శివారు కృషి విజ్ఞాన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ప్రత్యేక విమానంలో వచ్చారు. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. కేవీకేలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి హాజరై ప్రసంగించనున్నారు. నేడు, రేపు రెండు రోజులపాటు ఆయన రాష్ట్రంలో పర్యటించనున్నారు. కాగా, బుధవారం ఒకే రోజు ఉప రాష్ట్రపతి, ముఖ్యమంత్రి పర్యటనల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

స్వాగతం పలుకుతున్న మంత్రి కొండా సురేఖ



INDIAN YOUTH CONGRESS
Office : 5, Raisina Road, New Delhi-110001 • Ph.: 011-23352472, 23318533 • Fax : +91-11-23731816
Mobile : 9419241140 • E-mail : uday.chib@inc.in • Website : www.iyc.in

Uday Bhanu Chib
President

December 25, 2024

Dear Shiva Charan Reddy Jakkidi,

I am hereby pleased to appoint you as **President, Telangana Pradesh Youth Congress** with immediate effect.

Indian Youth Congress is confident that you will devote your full time and energy to further strengthen the organization and as well as the Congress Party under the able and dynamic leadership of **Sh. Mallikarjun Kharge Ji, Smt. Sonia Gandhi Ji & Sh. Rahul Gandhi Ji.**

(Uday Bhanu Chib)

Shri Shiva Charan Reddy Jakkidi,
President,
Telangana Pradesh Youth Congress.

ఇటీవల నూతనంగా నియమితులైన తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ఎస్సైని కలిసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్

అక్షర దర్బార్, నర్సింహులపేట : నర్సింహులపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ బుధవారం నర్సింహులపేట ఎస్సై సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్సైకి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, సీనియర్ నాయకులు గౌనీ యాదగిరి, గ్రామ ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి, యూత్ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.